ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 254 । హైదరాబాద్ 18-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-



### విజయవాడ చేరుకున్న రాష్ట్రపతి..
## స్వాగతం పలికిన చంద్రబాబు, పవన్

విజయవాడ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆమెకు ఘనస్వాగతం పలికారు. విమానాశ్రయంలో పోలీసు గౌరవవందనం స్వీకరించిన అనంతరం రోడ్డు మార్గంలో మంగళగిరి ఎయిమ్స్ కు రాష్ట్రపతి బయలుదేరి వెళ్లారు. మంగళగిరిలోని అఖిల భారత వైద్య విద్యా సంస్థ (ఎయిమ్స్) స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.



## రాజస్థాన్‌లో ప్రతి ఇంటికి నీటి సరఫరా :ప్రధాని మోదీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం రాజస్థాన్‌లోని అన్ని ఇళ్లలో త్వరలోనే ప్రతి ఇంటికి నీటి సరఫరా అందించడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కాంగ్రెసును నీటి వివాదాలు విషయంలో విమర్శిస్తూ, “మేము విరోధం కాదు, సహకారాన్ని విశ్వసిస్తాము.



## ఏపీలో భూ రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచే ప్రక్రియకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. పట్టణాలు, గ్రామాల్లో భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలను 15% వరకు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కలెక్టర్లు ప్రతిపాదించిన భూమి విలువల సవరణలకు ఇప్పటికే జిల్లా కమిటీల ఆమోదం లభించింది.



# వైద్య సేవలకే తొలి ప్రాధాన్యం
### యువ డాక్టర్లుకు రాష్ట్రపతి ముర్ము సూచన

-ప్రపంచ వ్యాప్తం మన డాక్టర్లకు గుర్తింపు
ఆరోగ్య వంత సమాజం కోసం చేస్తున్నకృషి మరువలేం
భారతీయ మహిళలు అన్ని రంగాలో పురోగమిస్తున్నారు
యువ వైద్యులు అత్యుత్తమ సేవలందించాలి
మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మంగళగిరి : భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు.




## విజయసాయిరెడ్డికి డిఎన్ఎ టెస్ట్ చేయించండి :శాంతి భర్త మొర

మంగళగరి :వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు.

### పేర్ని నాని కుటుంబంపై
## లుక్ అవుట్ నోటీసులు!



ఆంధ్రప్రదేశ్:ఆంధ్రప్రదేశ్ లోరేషన్ బియ్యం మాయం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పేర్ని నాని కుటుంబంపై లుక్ అవుట్ నోటీసు జారీ అయింది. వారు దేశం విడిచి పారిపోకుండా పోలీసులు ఈ నోటీసులు జారీ చేశారు.

## మరో గోడౌన్ పై అనుమానం ఉంది: నాదెండ్ల మనోహర్



మరో గోడౌన్ లో కూడా తనిఖీలు చేస్తామన్న మనోహర్ ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపాటు

## మన వైద్యుల సేవలు మరువలేంఎయిమ్స్

# స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**ప్రపంచ వ్యాప్తం మన డాక్టర్లకు గుర్తింపు**
**ఆరోగ్య వంత సమాజం కోసం చేస్తున్నకృషి మరువలేం**
**భారతీయ మహిళలు అన్ని రంగాలో పురోగమిస్తున్నారు**
**యువ వైద్యులు అత్యుత్తమ సేవలందించాలి**
**మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**



మంగళగిరి : భారత మహిళలు, యువతులు అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. నేడు జరిగిన మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు రాష్ట్రపతి ప్రధానం చేశారు. అలాగే ఎయిమ్స్ తొలి బ్యాచ్ కు చెందిన 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి పట్టాలు అందజేశారు.

అనంతరం రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. “పానకాల స్వామికి నా ప్రార్ధన.. లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి.. యువ వైద్యులుగా మీరందరూ అత్యుత్తమ సేవలందించాలి. ఇప్పుడు డాక్టర్లు అయిన వారిలో 2/3 వంతు మహిళా డాక్టర్లు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్‌గా మీరందరూ గుర్తుంటారు” అని తెలిపారు.

**ఆరోగ్యంపై దృష్టి పెట్టండి.**

దేశ ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని.. పూర్తి ఆరోగ్యంపై అందరూ దృష్టి పెట్టాలని రాష్ట్రపతి సూచించారు. ప్రతీరోజూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. యోగాసనాలు, ప్రాణాయామాలు చేయడం ఆరోగ్యంగా ఉండటానికి అవసరమన్నారు. సమయం, పరిస్థితులను బట్టి ప్రతీ మనిషి జీవనశైలి ఉండాలని వెల్లడించారు. మెడికల్ టెక్నాలజీ ఎడ్యుకేషన్‌తో అందరికీ ఉపయోగపడే సేవలు అందిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయమన్నారు.

ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి మన డాక్టర్ల సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రతీ రోగికీ సేవలందించాలి.. ప్రతీ డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి స్పష్టం చేశారు. యువ డాక్టర్లు సేవ చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

రాష్ట్రపతిని సత్కరించిన చంద్రబాబు..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు శాలువ కప్పి సన్మానించారు. అలాగే తిరుమల శ్రీవారి మెమొంటోను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలనుకుంటున్నామన్నారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్ టెక్‌గా మారిపోయిందని, డీప్ టెక్‌ను మెడికల్‌లో కూడా అమలు చేయాలనుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ నజీర్, కేంద్ర మంత్రులు ఆయూష్ శాఖ మంత్రి ప్రకాష్ రావు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , సత్య కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం
## చీఫ్ గెస్ట్ గా రాష్ట్రపతి



గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఉన్న ఎయిమ్స్ వైద్య కాలేజీ తొలి స్నాతకోత్సవం మంగళవారం జరుగుతుంది. ఇందులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్నారు.ఎయిమ్స్-మంగళగిరి తొలి స్నాతకోత్సవం నేటి మధ్యాహ్నం జరగనుంది. ఈ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్యఅతిథిగా హాజరై వైద్య విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయనున్నారు.

2018-19లో తొలి బ్యాచ్‌గా 49 మంది విద్యార్థులు ఈ వైద్య కాలేజీలో చేరారు. వీరంతా వైద్య విద్యలో గ్రాడ్యుయేషన్‌ను పూర్తి చేసుకున్నారు. వీరిలో 47 మందికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా పట్టాలను ప్రదానం చేయనున్నారు. మరో నలుగురికి పీడీసీసీ సర్టిఫికెట్ కోర్సులకు సంబంధించిన పట్టాలు అందజేస్తారు.ఎంబీబీఎస్ గ్రాడ్యుయేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మరో నలుగురు విద్యా ర్థులకు బంగారు పతకాలను అందజేస్తారు. ఎయిమ్స్ ఆవరణలోని ఆడిటోరియంలో జరిగే ఈ స్నాతకోత్సవంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా, రాష్ట్ర వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి లోకేశ్ తదితరులు పాల్గొంటారని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మధబానందకర్ తెలిపారు.

రాష్ట్రపతి ముర్ము పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎయిమ్స్ డైరెక్టర్ మధబానందకర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవతేజ రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## పేర్ని నాని కుటుంబంపై లుక్ అవుట్ నోటీసులు!



ఆంధ్రప్రదేశ్:

ఆంధ్రప్రదేశ్ లోరేషన్ బియ్యం మాయం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పేర్ని నాని కుటుంబంపై లుక్ అవుట్ నోటీసు జారీ అయింది. వారు దేశం విడిచి పారిపోకుండా పోలీసులు ఈ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో నిందితులు దరఖాస్తు చేసుకున్న బెయిలు పిటిషన్ నిన్న విచారణకు వచ్చినప్పటికీ తిరిగి 19వ తేదీకి వాయిదా పడింది. కాగా, మాయమైన బియ్యం విలువకు సంబంధించి జరిమానాతో కలిపి డబ్బులు కట్టాలన్న అధికారుల నోటీసుకు స్పందించిన నాని కుటుంబం తొలి విడతలో ఈ నెల 13న కోటి రూపాయల విలువైన మూడు డీడీలు సమర్పించింది. నిన్న మరో రూ. 70 లక్షల డీడీలు ఇచ్చారు. మొత్తంగా రెండు విడతల్లో కలిపి ఇప్పటి వరకు రూ. 1.7 కోట్ల డీడీలు అధికారులకు అందించారు.

నేడు స్పష్టత వచ్చే అవకాశం

అయితే ఈ కేసు పలు మలుపులు తిరుగుతున్నది. జరిమానా చెల్లించే అవకాశం ఇవ్వడం ద్వారా పేర్ని నాని కుటుంబానికి అధికారులు ఈ కేసు నుంచి బయటపడే అవకాశం కల్పించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నేరం చేసి తప్పించుకునేలా అధికారుల చర్యలు ఉన్నాయని అంటున్నారు. మొత్తం 3,708 బస్తాల రేషన్ బియ్యం మాయమైనట్టు చెబుతున్నా, ఆ సంఖ్య అంతకుమించే ఉంటుందని అధికారులు అంటున్నారు. వాస్తవంగా ఎన్ని బస్తాలు మాయమై ఉంటాయన్న విషయంలో నేడు ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

పోలీసుల కేసు నమోదు

రేషన్ బియ్యం మాయమైన కేసులో ఈ నెల 10న గోదాము యజమాని జయసుధ, మేనేజర్ మానస్ తేజపై పోలీసులు కేసు నమోదు చేశారు. వెంటనే జయసుధ ఈ నెల 13న బెయిలు కోసం దరఖాస్తు చేయగా, విచారణ గురువారానికి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న జయసుధ విదేశాలకు పారిపోకుండా పోలీసులు తాజాగా లుక్ అవుట్ నోటీసులు జారీచేశారు. కాగా, మాయమైన బియ్యం విలువకు సంబంధించి పేర్ని నాని కుటుంబం రూ. 1.7 కోట్లు చెల్లించిన నేపథ్యంలో నాని నిన్న అజ్ఞాతం వీడి బయటకు వచ్చారు. తన నివాసంలో మాజీ మంత్రులు మేరుగు నాగార్జున, జోగి రమేశ్, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ తదితరులతో సమావేశమయ్యారు. ఈ కేసుతో ఏపీ రాజకీయాలు వేడిని పుట్టిస్తున్నాయి.

## ఏపీలో భూ రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూ రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచే ప్రక్రియకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. పట్టణాలు, గ్రామాల్లో భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలను 15% వరకు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి కలెక్టర్లు ప్రతిపాదించిన భూమి విలువల సవరణలకు ఇప్పటికే జిల్లా కమిటీల ఆమోదం లభించింది.

ఈ నెల 20న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో సవరణ వివరాలు నోటీసు బోర్డుల్లో ప్రకటించనున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా డిసెంబర్ 24 వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు, సలహాలు స్వీకరించనున్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని డిసెంబర్ 27న వాటిని సమీక్షించి తుది నిర్ణయం తీసుకుంటారు.

కొత్త భూ రిజిస్ట్రేషన్ ఛార్జీలు 2024 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరిగిన ఛార్జీలతో భూముల రిజిస్ట్రేషన్ ఖర్చులు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయాన్ని పెంచడం, భూముల మార్కెట్ విలువకు అనుగుణంగా ఛార్జీలు సమన్వయం చేయడం ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలు.

వివిధ ప్రాంతాల్లో భూముల విలువలు విపరీతంగా పెరుగుతుండడంతో, ప్రభుత్వం సమీక్ష నిర్వహించి తాజా మార్పులను ప్రతిపాదించింది. అయితే ఈ నిర్ణయం పట్ల ప్రజల్లో వివిధ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వర్గం దీన్ని సహజమైన నిర్ణయంగా చూస్తున్నప్పటికీ, మరో వర్గం దీని వల్ల భూముల కొనుగోలు పై ఆర్థిక భారం పెరుగుతుందని భావిస్తోంది. మొత్తం మీద కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీల సవరణ భూ వ్యాపారంపై ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# విజయసాయిరెడ్డికి డిఎన్ఎ టెస్ట్ చేయించండి :శాంతి భర్త మొర

మంగళగరి :వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన భార్యను లోబరుచుకుని విశాఖపట్నంలో రూ. 1,500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉండవల్లి నివాసంలో ప్రజాదర్బార్ కు విచ్చేసిన మదన్ మోహన్ మంత్రి లోకేశ్ ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నారు.

విజయసాయి రెడ్డి, అడ్వొకేట్ సుభాష్ కలసి తన భార్య శాంతిని లోబరుచుకుని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్ద ఎత్తున భూములు కొల్లగొట్టారని చెప్పారు. 2022-23 మధ్య కాలంలో తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి%ొ% తన భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారని తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హెూంమంత్రి, డీజీపీలను కలిసి విన్నవించానని తెలిపారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వైసిపి ఎంపి విజయసాయిరెడ్డికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని లోకేశ్ ను కోరారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ. 20 కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని చెప్పారు. కుంచనపల్లిలో రూ. 4 కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ. 3 కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్ లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని తెలిపారు.విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ. 1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరారు. విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని విన్నవించారు. మదన్ విన్నపం పట్ల లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రధాని మోదీ: రాజస్థాన్‌లో ప్రతి ఇంటికి నీటి సరఫరా

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం రాజస్థాన్‌లోని అన్ని ఇళ్లలో త్వరలోనే ప్రతి ఇంటికి నీటి సరఫరా అందించడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కాంగ్రెసును నీటి వివాదాలు విషయంలో విమర్శిస్తూ, “మేము విరోధం కాదు, సహకారాన్ని విశ్వసిస్తాము. మేము విఘటనలు కాదు, పరిష్కారాలను నమ్ముతాము. అందుకే మా ప్రభుత్వం ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టును ఆమోదించింది మరియు దాన్ని విస్తరించింది” అని ప్రధాని మోదీ తెలిపారు.

“బిజేపి ప్రభుత్వం మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్‌లో ఏర్పడినప్పుడు, పార్వతి-కలిసింద్-చంబల్ ప్రాజెక్టుపై ఒప్పందం సంతకమైంది. ఇది నీటి సమస్యలను పరిష్కరించేందుకు సక్రమమైన మార్గం చూపిస్తుంది” అని తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ సర్వర డ్యామ్ ప్రాజెక్టుపై ఆయన స్పందిస్తూ, “కాంగ్రెసు మరియు కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఈ ప్రాజెక్టును నిలిపివేయడానికి వివిధ పద్ధతులు పాటించాయి. వాటి ఉద్దేశం ప్రజల ప్రయోజనాలను అడ్డుకోవడం, నీటి సమస్యలను పరిష్కరించడం కాదు” అని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ మాట్లాడుతూ, “కాంగ్రెసు నీటి సమస్యలను పరిష్కరించడంలో ఆసక్తి చూపదు. మన నదుల నీరు గతంలో బార్డర్లను దాటినప్పటికీ, మన రైతులు ఆ నీటి ప్రయోజనాలను పొందలేకపోయారు. ఈ సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెసు విఫలమైంది, ఇది చాలా దురదృష్టకరం” అని చెప్పారు.

మోదీ తన ప్రసంగంలో రాజస్థాన్‌లో నీటి సమస్యల పరిష్కారానికి, రైతుల ప్రయోజనాల కోసం భారత ప్రభుత్వ పెద్ద ప్రాజెక్టులను అమలు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ విధంగా, బిజేపి ప్రభుత్వం రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను పరిష్కరించేందుకు నూతన దిశలో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ప్రధాని మోదీ రైతుల అవసరాలు, అభ్యున్నతికి అడ్డంకులు తొలగించడంపై ప్రాధాన్యతనిస్తూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

## మరో గోడౌన్ పై
## అనుమానం ఉంది: నాదెండ్ల మనోహర్



మరో గోడౌన్ లో కూడా తనిఖీలు చేస్తామన్న మనోహర్
ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపాటు
తప్పు చేసిన వాళ్లు చట్టం నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్య

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచి మాయం అయిన అంశంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. పేర్ని నాని గోడౌన్ లో తనిఖీలు నిర్వహించిన అధికారులు అందులో ఉన్న బియ్యాన్ని మచిలీపట్నంలోని మార్కెట్ యార్డుకు తరలించారు.

ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో గోడౌన్ పై కూడా అనుమానం ఉందని... తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రజలకు చెందిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను తెలుసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. తప్పు చేసిన వాళ్లు చట్టం చేతుల్లోంచి తప్పించుకోలేరని చెప్పారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని అన్నారు.

## సోలార్ కంపెనీలో దొంగతనం చేసిన వ్యక్తులు అరెస్ట్



### రూ.1, 60,000 విలువైన 240కే.జిల కాపర్ వైర్ ను స్వాధీనం చేసుకున్న పాణ్యం పోలీసులు

**పాణ్యం, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా పరిధిలోని పాణ్యం మండలము, పిన్నాపురం గ్రామ శివార్లలో ఉన్న సోలార్ కంపెనీలో దొంగతనం చేసిన ముద్దాయిలను పట్టుకొని వారి వద్ద నుండి సుమారు ఒక లక్ష అరవై వేల రూపాయల విలువైన సుమారు 240కే.జిల కాపర్ వైర్ ను పాణ్యం పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 9వ తేది రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పాణ్యం మండలము, పిన్నాపురం గ్రామ శివార్లలో ఉన్న సోలార్ కంపెనీ ఆవరణములో సోలార్ పానెల్ లకు చెందిన సుమారు 3200 మీటర్ల కాపర్ కేబుల్ ను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించి దొంగలించుకొని పోయినారని కొలిమ మన్సూర్ స్టోర్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాణ్యం పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి కేసు నమోదు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న సోలార్ ప్రాజెక్ట్ లో దొంగలించబడిన కాపర్ వైర్ కేసు దర్యాప్తు విషయంలో జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల ఎస్డిపిఓ శ్రీనివాస రెడ్డి సూచనలు సలహాల మేరకు పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి వారి సిబ్బంది కలిసి కేసును పూర్తిగా విచారించి, ఈ నెల 16వ తేదీ సాయంత్రం 18.00 గంటలకు పిన్నాపురం గ్రామము ఊరి బయట వాటర్ ట్యాంక్ దగ్గర మారెళ్ల భూపాల్ గడ్డి వామి వద్ద పై తెలిపిన ముద్దాయిలను పట్టుకుని ఏ 1, ఏ 3లను విచారించగా, సదరు వ్యక్తులు పిన్నాపురం గ్రామము శివార్లలో ఉన్న సోలార్ ప్రాజెక్టు లోకి ప్రవేశించి, అక్కడ సోలార్ ప్లేట్లకు ఉన్న కాపర్ కేబుల్ వైరును కత్తిరించి సుమారు 3200 మీటర్ల వైరును దొంగలించి, సదరు వైరును కాల్చగా వచ్చిన సుమారు 240 కేజిల కాపర్ వైరును నంద్యాలకు చెందిన ఏ 4 నుండి ఏ 6 ముద్దాయిలకు రూ.1,60,000 అమ్మారు. సదరు కాపర్ వైరును ఏపీ21టీ.ఎక్స్ 3998 ఆటోలో నంద్యాలకు తీసుకొని పోతుండగా సదరు సమాచారం తెలుసుకున్న పాణ్యం ఎస్ఐ వారి సిబ్బంది తో పట్టుకొని వారి వద్ద ఉన్న సుమారు 240 కే.జిల కాపర్ వైరును, ముద్దాయిలు నేరము చేయడానికి ఉపయోగించిన ఆటోను, 4 సెల్ ఫోన్లను అరెస్ట్ చేసి స్వాధీనంలోకి తీసుకున్నారు. ఈ కేసులో ముద్దాయిలకు సస్పెక్ట్ షీట్ ఓపన్ చేసి వారిపై నిఘా ఉంచబడును. కావున సోలార్ కంపెనీకి చెందిన కేబుల్ లు కానీ ఐరన్ మెటీరియల్ కానీ దొంగతనము చేసినచో చట్టపరమయిన చర్యలు తీసుకుంటామని పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

# కుల గణన చేపట్టడం వల్ల బహుళ ప్రయోజనాలు

# జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు

**పాములపాడు డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగనన చేపట్టడం వల్ల బహుళ ప్రయోజనాలు ముఖ్యంగా పేదలకు లబ్ధి చేకూరుతుందని బీసీలలో అత్యంత వెనుకబడ్డ వడ్డెర , దొమ్మర , ఉప్పర మొదలగు కులాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వానికి సులువు అవుతుందని ఈ విధంగా చేయడం వల్ల రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయడానికి ఆర్థిక ప్రణాళికలు రూపొందించుటకు అవకాశం ఉంటుందని , తద్వారా బీసీలు అభివృద్ధి చెందుటకు దోహదపడుతుందని జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు అన్నారు , కాబట్టి బీసీ కులాల జనగణన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి రాష్ట్ర కేంద్ర పథకాలు అమలు చేయాలని , రాజకీయ రిజర్వేషన్లు చట్టసభలలో కల్పించాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో చెల్లా ఇంద్రసేన , ఓర్సు వీరబాబు , ముద్రగడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### రోడ్డు ప్రమాదంలో గాయపడిన

# విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయం అందజేయండి

## వైద్యులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, డిసెంబరు, 17( రిపబ్లిక్ న్యూస్): :**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్యులను ఆదేశించారు.

ఓర్వకల్లు మోడల్ పాఠశాల విద్యార్థులు తమ గ్రామం నుండి ఆటోలో వెళ్తూ రోడ్డు దాటుతున్న సమయంలో ఆటోను లారీ వెనుక నుండి ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది..ఈ ప్రమాదంలో 5 మంది విద్యార్థులకు గాయాలు అయి, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో కలెక్టర్ గాయపడిన విద్యార్థులను పరామర్శించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గాయపడిన విద్యార్థులను పరామర్శించారు..విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు..విద్యార్థుల ఆరోగ్యం బాగుందని, సుమంత్ అనే ఒక విద్యార్థి తలకు, పొట్టకు గాయాలు అయ్యాయని, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ కు వివరించారు.. మిగతా విద్యార్థులు, ఆటో డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం లేనప్పటికీ వారిని వెంటనే డిశ్చార్జ్ చెయ్యకుండా ఒక రోజు మొత్తం అబ్జర్వేషన్ లో ఉంచి, తగిన వైద్యసేవలు అందచేయాలని కలెక్టర్ డాక్టర్లకు సూచించారు..వీరి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు,



కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఈఓ శామ్యూల్ పాల్, ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ డా.రామకృష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఆకతాయిల ఆట కట్టిస్తున్న పోలీసులు

### యువకుడి అసభ్య ప్రవర్తనకు 10 రోజులు జైలు శిక్ష

**బండి ఆత్మకూరు,నవంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):-**



బండి ఆత్మకూరు మండలంలో కొందరు యువకులు గ్రామాల్లో ఆకతాయి పనులు చేసుకుంటూ, అసభ్యంగా ప్రవర్తించడంపై పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గత కొన్ని రోజుల నుంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు యువకులపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన ఘటనలు ఈమధ్య కాలంలో చాలానే ఉన్నాయి. అలాగే తాజాగా మండల పరిధిలోని ఏ.కోడూరు గ్రామానికి చెందిన వంశీ అని యువకుడ్ని మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.ఎస్ ఐ జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వంశీ అనే యువకుడు గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి మద్యం తాగి చుట్టుపక్కల వారిని అసభ్యంగా తిట్టడమే కాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. దీంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆ యువకుడి పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచగా అతనికి 10 రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ రెండవ తరగతి జడ్జి రాంభూపాల్ రెడ్డి తీర్పునిచ్చినట్లు ఎస్ ఐ వివరించారు.

# రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, డిసెంబరు, 17( రిపబ్లిక్ న్యూస్): :**

రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు.

మంగళవారం కర్నూలు రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడారు. భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు.పాస్ బుక్ మ్యుటేషన్, సర్వే, లాంటి సమస్యలను యూజర్ ఛార్జ్ ఫీజు లేకుండా ఆన్లైన్ లో నమోదు చేసి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు సూచించారు..అనంతరం తహశీల్దార్, సిబ్బందితో మాట్లాడుతూ ఎన్ని అర్జీలు వచ్చాయి ? ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు..అవసరమైన వాటికి ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.. అర్జీలను ఆన్లైన్ లో నమోదు చేసి ప్రింటెడ్ రశీదు ఇవ్వాలన్నారు..నెలలోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు..గ్రామానికి స్మశాన వాటిక కావాలని ప్రజలు విజ్ఞప్తి చేయడంతో అందుకు సంబంధించి తగిన ప్రతిపాదనలు పంపాలని ఇంఛార్జి తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



కార్యక్రమంలో కర్నూలు రూరల్ ఇంఛార్జి తహశీల్దార్ వెంకటలక్ష్మి ,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెరిసిన లిటిల్ ఏంజెల్ విద్యార్థుల .



**వెలుగోడు డిసెంబర్ 17 న్యూస్**

జాతీయ స్థాయి కరాటే పోటీలలో తమ సత్తా చాటి మెరిసిన లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు . విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్, బ్రోన్జ్ మెడల్స్ సాధించారు. 27వ జాతీయస్థాయి ఐట నేషనల్ ఐటిఎఫ్ టైక్వాన్-డు ఛాంపియన్షిప్-2024 పోటీలు జాతీయ స్థాయిలో ఢిల్లీలో నిర్వహించారు. పోటీలలో లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వై నాగ జస్వంత్ రెడ్డి పాల్గొని తన సత్తా చాటిగోల్డ్ మెడల్ , ఎస్ ఇర్ఫాన్ , ఎస్ తేజస్ గౌడ్ నా ప్రతిభ చాటి బ్రోంజ్ మెడల్స్ సాధించారని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్ తెలిపారు.. జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని బంగారు, కాంస్యం పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి పాఠశాల వరకు విజేతల ఘనస్వాగతం పలికి క్రీడాకారులకు పూలమాలలు వేసి భాజా భజంత్రీలతో పాఠశాల వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటుచేసిన సమావేశంలో కరెస్పాండెంట్, సీనియర్ పాత్రికేయుడు జే సుల్తాన్ మొహిద్దిన్ మాట్లాడుతూ కరాటే పోటీల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా జాతీయ స్థాయికి వెలుగోడు లిటిల్ ఏంజిల్స్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటడం వెలుగోడు మండలానికి గర్వకారణం అన్నారు. ఇదే సమయంలో క్రీడాకారుల తల్లిదండ్రులు ప్రోత్సాహం కూడా ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు అవసరమేనని, క్రీడలతో కుటుంబంతోపాటు ప్రోత్సాహం అవసరం అన్నారు.విద్యార్థులు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు, పుట్టిన ఊరికి, దేశానికి కీర్తిని తీసుకురావాలన్నారు.అదేవిధంగా, క్రీడల అవశ్యకత గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అప్పియ ప్రశాంత, కరాటే మాస్టర్ చంద్ర గౌడ్, అధ్యాపక బృందం, అనిల్ సలీం, అమీన్, రిచి, రవి, మాలిక్, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం

**-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**

కర్నూలు, డిసెంబర్ 17( రిపబ్లిక్ న్యూస్): :

నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు మంగళవారం నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ లో విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఈ విద్యా సంవత్సరంలో జరిగే 10వ, 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు.. కేంద్రీయ విద్యాలయ్ లో విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్యతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు..

మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యార్థుల కోసం పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్ కోర్టు, స్కేటింగ్ కోర్టు, క్రికెట్ ప్రాక్టీస్ కు సంబంధించి ఏర్పాటు చేసేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు.. అలాగే విభిన్న ప్రతిభావంతులు అయిన విద్యార్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఫస్ట్ ఫ్లోర్ కు వెళ్లేందుకు ర్యాంపు ఏర్పాటు, మార్నింగ్ అసెంబ్లీలో విద్యార్థులు ప్రేయర్ చేసేందుకు వీలుగా ఒక ఓపెన్ షెడ్ ఏర్పాటుకు



కూడా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.. ఒకేషనల్ కోర్సు ల్యాబ్ మంజూరు అయినందున,ఇందుకు సంబంధించి పరిపాలనా ఆమోదం కోరుతూ ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు..అలాగే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, మరమ్మత్తులు ఏవైనా ఉంటే వాటికి కూడా ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని, ఈ ప్రతిపాదనలను కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ద్వారా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు పంపి నిధులు మంజూరు కోరుతామని కలెక్టర్ తెలిపారు. కేంద్రీయ విద్యాలయ్ ప్రిన్సిపల్ పాయల్ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యాలయ ప్రగతికి మేనేజ్మెంట్ కమిటీ అందిస్తున్న సహకారం విలువైనదని ప్రశంసించారు.. తమ కేంద్రీయ విద్యాలయ్ పియం శ్రీ పథకం కింద ఎంపిక అయిందని తెలిపారు.. పాఠశాల ప్రగతి గురించి ప్రిన్సిపల్ కమిటీ సభ్యులకు పిపిటి ద్వారా వివరించారు.

తొలుతగా కేంద్రీయ విద్యాలయానికి చేరుకున్న చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ కు విద్యాలయ్ ఎన్సిసి స్కౌట్స్ ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాసరావు, కేంద్రీయ విద్యాలయ్ సిబ్బంది ఆంజనేయులు, హిమబిందు, నూర్ బాషా, షేక్షావలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నంద్యాల మహిళా వైద్యుల ఆధ్వర్యంలో ఆరోగ్యం పై కళాశాల స్థాయి క్విజ్ పోటీలు. ప్రథమ స్థానం: శాంతిరాం ఫార్మసీ కళాశాల.

## - ద్వితీయ స్థానం: రామకృష్ణ డిగ్రీ కళాశాల.

**నంద్యాల డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్):**

భారతీయ వైద్య సంఘం నంద్యాల మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో కళాశాలల స్థాయిలో ఆరోగ్యం, వైద్యం పై బాలికలకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో, కార్య దర్శి డాక్టర్ అనూష సహకారంతో నిర్వహించిన ఈ క్విజ్ పోటీలలో శాంతిరాం ఫార్మసీ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల, ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల, ఎస్విఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నేషనల్ డిగ్రీ కళాశాల, రావుస్ జూనియర్ కళాశాలలకు చెందిన ఆరు బాలికల జట్లు పాల్గొన్నాయి.

డాక్టర్ కల్పన,డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనూష, డాక్టర్ శశి కిరణ్,డాక్టర్ శిల్పా వివిధ రౌండ్లకు క్విజ్ మాస్టర్లు గా,రౌండ్ కు 12 ప్రశ్నలు చొప్పున నాలుగు రౌండ్లు, ఒక రాపిడ్ ఫైర్ రౌండ్ నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన శాంతిరాం ఫార్మసీ కళాశాల, ద్వితీయ స్థానం సాధించిన రామకృష్ణ డిగ్రీ కళాశాల జట్లకు ట్రోఫీలు, పాల్గొన్న ఆరు జట్ల సభ్యులకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ, మహిళా వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ సరిత, డాక్టర్ ప్రసన్న,డాక్టర్ శిల్ప, డాక్టర్



శశికిరణ్, పోషకాహార నిపుణురాలు తేజస్విని, కళాశాల అధ్యాపకులు లలితా సరస్వతి అధిక సంఖ్యలో కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉన్నారని ప్రత్యేకించి మహిళా వైద్యులు ఇటీవల కాలంలో వివిధ విద్యాసంస్థలలో వైద్య అవగాహన సదస్సులు నిర్వహించడం, అటవీ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రశంసమనీయమని కొనియాడారు. డాక్టర్ కల్పన, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ వైద్యులు సామాజిక బాధ్యతలో భాగంగా సామాజిక సేవ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని ప్రజలతో మమేకం కావడమే తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కల్పించడం ద్వారా వారు తమ కుటుంబాలలో, చుట్టుపక్కల ఉన్న ప్రజలలో ఆరోగ్య జాగ్రత్తలపై వివరించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

## 'పొలం పిలుస్తోంది' ఎంతో ఉపయుక్తం...



## ఏవో పవన్ కుమార్.

**వెలుగోడు డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్**

మంగళవారం వెలుగోడు మండలం జమ్మినగర్ తాండ వెలుగోడు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు, భూసార పరీక్ష ఆధారిత ఎరువులు మాత్రమే వాడాలని, పెట్టుబడి ఖర్చులు తగ్గించి ఆర్థికంగా రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలని ఏవో తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో మినుము పంటను పరిశీలించి రాత్రివేళ తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నందున మంచుకు తెగులు విపరీతంగా సోకే అవకాశం ఉన్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి సుధారాణి, వ్యవసాయ సహాయకులు రామకృష్ణ నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.

# ముసలి రెస్క్యూ ఆపరేషన్ పూర్తి-ఊపిరి పీల్చుకున్న జాలర్లు, రైతులు:-ఎం.ఏ.ఖాన్ (వెలుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్)

పాములపాడు డిసెంబర్ 17 (రిపబ్లిక్ న్యూస్):-పాములపాడు మండలంలోని, బానకచెర్ల గ్రామం దగ్గర ఉన్న నిప్పుల వాగుపైన కేసీ కెనాల్ లో గత వారం రోజులుగా సంచలనం సృష్టించిన ముసలిని వెలుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్- మహబూబ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ దళం ద్వారా పట్టుకొని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్- మహబూబ్ ఆలీ ఖాన్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం ఏపీ వన్యప్రాణి రక్షణ దళం మరియు ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది మొత్తం 30 మంది దాకా పాల్గొని,కష్టపడి వలలు, పుచ్చుల ద్వారా ముసలిని బోన్ లోకి ఎక్కించి, కేసీ కెనాల్ నుండి బయటకు తీసి, అనిమల్స్ రెస్క్యూ వాహనంలో నల్లమల్ల రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతానికి తరలించడం జరిగిందన్నారు. తెలియజేశారు. ఈరోజు కేసి.కెనాల్లో ఉన్న ముసలిని పట్టుకొని వెళ్లడంతో అక్కడ చేపలు పట్టే జాలర్లకు, పశువులు, మేకలు కాసే వారికి, రైతులకు ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. గత వారం రోజులుగా కేసి.కెనాల్ లోకి దిగాలంటే భయంతో అందరూ వనికిపోయారు. మొత్తానికి ముసలికి ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది చాలా శ్రమపడి పట్టుకొని బోనులో పెట్టి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ ముసలి రెస్క్యూ ఆపరేషన్ లో ఎఫ్ఎస్ఓ- ఎస్.గోపి, ఫారెస్ట్ యాంటీ స్క్వాడ్- రామకోటి, అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు-ఎం.సుజాత, వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ రెస్క్యూటివ్ ఆఫీసర్- సాహెబ్ పీరా, వైల్డ్ రెస్క్యూ టీం డాక్టర్ వెస్లీ, టీం లీడర్ జుబేద్, ఫారెస్ట్ సిబ్బంది రాము, భూపాల్, రవి, అరుణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.



## కిసాన్ మేళాకు రైతులు తరలి రావాలి.



**వెలుగోడు డిసెంబర్ 17 రిపబ్లిక్ న్యూస్**

నంద్యాల పట్టణంలో ఈనెల 18 నిర్వహిస్తున్న కిసాన్ మేళాకు రైతులు తరలివచ్చి సద్వినియోగం చేసుకోవాలని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానంలో నిర్వహించే ఈ కిసాన్ మేళాకు రాష్ట్ర మంత్రులతో పాటు వ్యవసాయంలో నిష్ణాతులైన సాంకేతిక నిపుణులు పాల్గొంటారని రైతులు తమ సమస్యలకు నివృత్తి కలిగించుకోవచ్చని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పని చేయాలి - రాష్ట్ర పరిశీలకుడు వెంకటరత్నం

## ముగిసిన సమిష్టి అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 17,( రిపబ్లిక్ న్యూస్):-**

గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు గ్రామ స్థాయి అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేయాలని స్టేట్ అబ్జర్వర్ వెంకటరత్నం సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమిష్టి అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గ్రామ సర్పంచులు ,పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందికి శిక్షణ నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులందరు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. ఏ శాఖకు సంబంధించిన ఆయా శాఖల అధికారులు వారి శాఖల్లోని ప్రగతిని ప్రజలకు వివరించాలన్నారు. అంతకు ముందుగా ఎంపీడీవో దస్తగిరి, ఈవోపిఆర్డి రామ కృష్ణ వేణిలు గ్రామ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణనిచ్చారు. ఈ క్రమంలో ఎంఈఓ యశోద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. వీటితో పాటు విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆమె వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి బాల్య వివాహాల వల్లే కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను క్షుణ్ణంగా వివరించారు.వీటితోపాటు పోషకాహారం లోపం వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపిస్తుందని చెప్పారు. కేజీబీవీ స్కూల్ ఎస్ వో దాక్షాయని గ్రామాల్లో ఎవరైనా డ్రాప్స్ బాలికలు ఉంటే కస్తూర్బా స్కూళ్లలో చేర్పించాలన్నారు. నిరుపేద బాలికలు కస్తూరిబా పాఠశాలలను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజలకు




తెలియజేయాలని కోరారు. వీరితోపాటు వెలుగు సిసి సుబ్బయ్య పొదుపు మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి




**మహానంది, డిసెంబర్17, (రిపబ్లిక్ న్యూస్):**

మహానంది గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ రమాదేవి బొల్లవరం లో జరిగిన రెవెన్యూ సదస్సులో రైతులను కోరారు. భూ సమస్యలు ,భూ వివాదాలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఆన్లైన్లో విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, ఒక సర్వే నెంబర్ బదులు మరో సర్వే నెంబర్, పట్టా భూముల్లో మార్పులు చేర్పులు, చుక్కల భూములు, డి పట్టాలకు సంబంధించిన వాటికి సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే స్పష్టమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఇక్కడ పరిష్కారం కాని వాటిని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని పోయి పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుబ్బారావు, ఆయా గ్రామాల విఆర్ఓ లతోపాటు గ్రామ టిడిపి నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, గడ్డం రాముడు పాల రామకృష్ణుడు, ఎర్రం శెట్టి నాగిశెట్టి రైతులు పాల్గొన్నారు

## హైందవ శంఖారావానికి

# అర్చక సమాఖ్య మద్దతు : విశ్వ హిందూ పరిషత్

నంద్యాల, డిసెంబర్ 17, రిపబ్లిక్ న్యూస్ ::

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలపై , అర్చకులపై జరుగుతున్న వివిధ రకాల దాడుల నేపథ్యంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్చక పురోహిత సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల నుండి వివిధ ఆగమ శాస్త్రాలకు సంబంధించిన 150 మంది అర్చక పురోహితులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య వక్త ఆంధ్రప్రదేశ్ అర్చక పురోహిత ప్రముఖ్ శివ శంకర్ మాట్లాడుతూ నెలకు రెండు సార్లు దేవాలయం కేంద్రంగా హారతి కార్యక్రమం ద్వారా ఆ దేవాలయ పరిధిలో భక్త మండలిని ఏర్పాటు చేసి దేవాలయ ఆలనా పాలనా చూడాలన్నారు.

అర్చక సంఘాల పెద్దలు మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలు విశ్వ హిందూ పరిషత్ దృష్టికి తీసుకురాగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పరిష్కార మార్గాలను ఆలోచిస్తామని జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్ర మౌళీశ్వర రెడ్డి అన్నారు. 5 జనవరి 2025 నాడు జరగబోయే హైందవ శంఖారావం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఇదేనని వారు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ , అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటపాడు శ్రీనివాసులు , కాకరవాడ వెంకట సుబ్బయ్య ,కరణం సుధీంద్ర , ఆర్.ఎస్.ఎస్ రాం ప్రసాద్ , నాగరాజు , శివ , కమ్మయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చైర్మన్ గా అబ్దుల్ అజీజ్ అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బోర్డు సభ్యులు



**అబ్దుల్ అజీజ్ ను చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో విడుదల**
**వేగంగా బోర్డు ఏర్పాటు ప్రక్రియ పూర్తిచేసిన మంత్రి ఫరూక్**

అమరావతి డిసెంబర్ 17(రిపబ్లిక్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నెల్లూరుకు చెందిన మాజీ మేయర్, టీడీపీ నాయకుడు అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ప్రభుత్వం చేత నియమించబడిన వక్ఫ్ బోర్డు సభ్యుల మొదటి సమావేశం జరిగింది. బోర్డు సభ్యుల మొదటి సమావేశంలోనే చైర్మన్ గా అబ్దుల్ అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వక్ఫ్ బోర్డ్ ఏర్పాటు ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేస్తామని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే మంత్రి ఫరూక్ నేతృత్వంలో వక్ఫ్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో జారీ కాబడిన మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జీవో –47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ జీవో–75 విడుదల చేసిన విషయం విధితమే. 21.10.2023 న అప్పటి ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఏర్పాటు కోసం నామినేట్ చేయబడ్డ సభ్యుల నియామకాల తీరుపై కొందరు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంపిక ప్రక్రియను నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ, వివిధ రకాల న్యాయపరమైన సమస్యల తలెత్తిన కారణంగా అప్పటి నుంచి వక్ఫ్ బోర్డులో పరిపాలన శూన్యత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారించడం, రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

నేత్రుత్వంలో కార్యాచరణ చర్యలు వేగవంతం చేయడం జరిగింది. ఇందులో భాగంగా

కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పదమైన జీవోను రద్దు చేస్తూ నూతనంగా జీవో నెంబర్ 75 ను ప్రభుత్వం జారీ చేసింది.

తదనంతరం వక్ఫ్ బోర్డు సభ్యులను నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం నియమించడం జరిగింది. బోర్డు సభ్యుల మొదటి సమావేశం వక్ఫ్ బోర్డు కార్యాలయంలో జరిగింది. నిబంధనలకు అనుగుణంగా బోర్డు సభ్యులందరూ వారిలోని సహచర సభ్యుడిని చైర్మన్ గా ఎన్నుకోవాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా అబ్దుల్ అజీజ్ ను చైర్మన్ గా బోర్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోర్డు సభ్యుల నిర్ణయం మేరకు అబ్దుల్ అజీజ్ ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం జీవో చేసింది.వక్ఫ్ ఆస్తుల నిర్వహణ మరియు పరిరక్షణ, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,గత కొద్ది నెలలుగా వక్ఫ్ బోర్డు లో నిలిచిపోయిన పరిపాలన శూన్యత పై దృష్టి సారించి చర్యలు చేపట్టి, నియమ నిబంధనలకు అనుగుణంగా వక్ఫ్ బోర్డు ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేసినట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని అక్రాంతమైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూములను పరిరక్షించుకోవడం పై కొత్త బోర్డు కు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన బాధ్యతలు అప్పజెప్పినట్లు మంత్రి తెలిపారు.

## పంచాయతీల సుపరిపాలన
## అభివృద్ధి సుస్థిర లక్ష్యాల సాధనకు కృషి చేయాలి



## సర్పంచ్ లు అధికారుల
## శిక్షణ శిబిరంలో
## రిసోర్స్ పర్సన్ లు మూర్తి,చిన్నం నాయుడు

నక్కపల్లి :

పంచాయతీల సుపరిపాలన అభివృద్ధి పై సుస్థిర లక్ష్యాల సాధనకు ప్రజా ప్రతినిధులు సహా ప్రభుత్వ అధికారులు విధిగా కృషి చేయాలని మండల రిసోర్స్ పర్సన్ లు మూర్తి,చిన్నం నాయుడు లు సూచించారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులోఎంపీపీ ఏనుగుపల్లి రత్నకుమారి అధ్యక్షతన మంగళవారం జరిగిన సర్పంచ్ లు, మండల స్థాయి అధికారుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు పాల్గొని శిక్షణను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిసోర్స్ పర్సన్లు బిఏబి ఎల్ మూర్తి,చిన్నం నాయుడు లు పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రక్షాళనతో పాటు పరిపాలన అభివృద్ధికి సంబంధించి సుస్థిర లక్ష్యాల సాధన విధివిధానాలు తదితర కీలకాంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, మండల విద్యాశాఖ 1,2, విభాగాల అధికారులు నరేష్, నూకరాజు ఆర్ డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగభూషణం మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ గిరిజా జ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించండి






### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 17, రిపబ్లిక్ న్యూస్ ::

ఎస్సి, బిసి ఇతర సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి చేపట్టాల్సిన మౌలిక వసతుల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 37 ఎస్సి, బిసి ఇతర సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించి పనులు ప్రతిపాదించి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేసుకోవాలని సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. వసతి గృహాల్లో నీటి సౌకర్యం ఉన్న మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, మస్కిటో నెట్ లు, విద్యుత్ పరికరాలు, తలుపుల మరమ్మతులు, పై కప్పు లీకేజీ, ఫ్లోరింగ్, ప్రహరీ గోడలు తదితర పనులకు ప్రభుత్వం 8.29 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు. ఈ మేరకు సంబంధిత ఇంజనీరింగ్, సంక్షేమ అధికారులు సంక్షేమ వసతి గృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఎస్టిమేట్లు తయారుచేసి పరిపాలన ఉత్తర్వులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్లో సంబంధిత పనులకు టెండర్లు పిలిచి పనులు అప్పగించి జనవరిలో పనులు ప్రారంభం కావాలన్నారు. చేపట్టిన మౌలిక వసతుల పనులన్నీ ఫిబ్రవరి నెలాఖరిలోపు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పూర్తి చేసిన పనులన్నింటికీ మార్చి 1 లోపు బిల్లులు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి, ట్రైబల్ వెల్ఫేర్, ఏపీఈడబ్ల్యూఐడిసి, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీర్లు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల భద్రతా ప్రమాణాలకు పటిష్ట చర్యలు






### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 17, రిపబ్లిక్ న్యూస్ ::

జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆర్అండ్బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిటిసి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో సూచించిన అజెండా అంశాలకు తీసుకున్న చర్యల నివేదికలు సంతృప్తికరంగా లేవని కలెక్టర్ స్పష్టం చేస్తూ వచ్చే సమావేశానికి పూర్తిస్థాయి చర్యలు తీసుకొని ఖచ్చితమైన భద్రతా ప్రమాణాల ఏర్పాట్లు చేసినట్లు నివేదికలు ఇవ్వాలన్నారు. నంద్యాల పట్టణంలో గుర్తించిన 23 బ్లాక్ స్పాట్లో ఎలాంటి చర్యలు చేపట్టారని కలెక్టర్ ఆరా తీశారు. శాంతిరాం మెడికల్ కాలేజీ, చాబోలు, కుందు బ్రిడ్జి, బొగ్గులైన్ తదితర బ్లాక్ స్పాట్ లలో అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, ఎలిమినేషన్, గుర్తింపు సూచికల బోర్డులు, జిగ్ జాగ్ బారికేడింగ్ తదితర పనులు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బొమ్మల సత్రం నుండి నూనెపల్లె బ్రిడ్జి వరకు 2.4 కిలోమీటర్ల రోడ్డు పనులను సంబంధిత కాంట్రాక్టర్ చే క్లియర్ ఉన్నచోట వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుంచి నెలకోసారి సమావేశాలు నిర్వహించాలని ప్రతి సమావేశంలో గత సమీక్షలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో క్విక్ గా అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న ఏడు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో సంయుక్త తనిఖీలు



నిర్వహించి ప్రమాద ఘంటికల ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేయాలన్నారు. చెప్పాం చేశామన్న రీతిలో కాకుండా ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉండి ప్రాణ భద్రత కల్పించాలన్నారు. గుత్తేదారు సపోర్టు లేకపోయినా, నిధుల కొరత వున్నా తమ దృష్టికి తెస్తే రాష్ట్రస్థాయిలో సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బారికేడ్స్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాలలు, కళాశాలలు ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 1033 హెల్ప్లైన్ బోర్డులు, %బాూూ% బటన్ నొక్కడం, ప్రతి టోల్ ప్లాజా లో అంబులెన్స్ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. ఆర్టీసీ బస్టాండు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల తదితర ముఖ్య కూడలి రద్దీ ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ప్రధాన రహదారిలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించడంతోపాటు స్పీడ్ బ్రేకర్ల ముందు, వెనుక భాగాల్లో పెయింటింగ్ వేయాలన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు డిఎస్పీలు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం చెల్లింపుపై ఆర్డీఓలతో సమన్వయం చేసుకొని నివేదికలు ఇవ్వాలన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం వినియోగం







## పట్టణ, గ్రామ శివారు
## ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా
## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై
## నిరంతరం పోలీసు నిఘా
## ప్రతిరోజూ వివిద ప్రాంతాలలో ఈ తరహా దాడులు
## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల క్రైం, డిసెంబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు వెలుగోడు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణంలో మంగళవారం నేర నివారణే లక్ష్యంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ కేమరాల ద్వారా నిఘా పెట్టి భహిరంగంగా మద్యం సేవించే వారిని గుర్తించి పలువురిపై కేసులు నమోదు చెయ్యడం జరిగింది. జిల్లాలో నేరాలను నియంత్రించుటకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామని, చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం పర్యవేక్షణ నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.